31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా


గురువారం 18 జూన్ 2026 పేజీలు : 8

### ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన

## మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూన్ 17 :** మహా లక్ష్మీ తరువాత పెరిగిన ప్రయాణికుల రద్దీ దృశ్య కొత్త బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆర్టీసీ బస్సుల కు ఉచిత ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యజమాను లను చేసిందని తెలిపారు.ప్రయాణికులతో ప్రేమ పూర్వకంగా మాట్లాడాలని ,వారి అసౌకర్యం కలిగించవద్దని సూచించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిందని ఎన్నికలు పూర్తికాగానే గెలిచిన సంఘము నాయకులతో అధికారుల కమిటీ లో విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.ఆర్టీసీ కొత్త రూట్లలో బస్సులు నడుపుతున్నారని గత ప్రభుత్వం ఆర్టీసీ నిర్వీర్యం చేయాలని చూసిందని తెలిపారు.పీఆర్సీ ప్రకటించి గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి ,విలీనం చేస్తుండడం పట్ల ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.గురుకుల పాఠ శాలల్లో మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచమని -2లో



### ఇందిరమ్మ ఇళ్లతో

## పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**చురకలు విలేకరి ఎండపల్లి జూన్ 17 :** ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కొండాపూర్ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 9 ఇళ్ల పూర్తి కాగా బుధవారం గృహ ప్రవేశాలు నిర్వహిం చారు. గృహప్రవేశ వేడుకలకు హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అ న్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కల ను నిజం చేస్తూ ముందుకు సాగుతున్నా మని మంత్రి తెలిపారు.బీఆర్ఎస్ పాలన లో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం చేయలేదని మంత్రి అన్నారు. ధర్మపురి నియోజకవర్గాన్ని నియంతల ఏలిన కొప్పుల ఈశ్వర్ ఏనాడైనా ఒక గ్రామంలో ప్రభుత్వం తరపున నిర్మించిన గృహప్రవేశంలో పాల్గొన్నారా అని ప్రశ్నించారు. పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్లపై సైతం -2లో

### కేంద్రీయ విద్యాలయంపై

## కావాలనే రాజకీయం చేస్తున్నారు

**కేంద్రీయ విద్యాలయంపై రాజకీయాలు మానుకోవాలి**

**జిల్లా ఏర్పడిన తొమ్మిదేళ్లకు మంజూరు ఇచ్చారు**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 :** కేంద్రీయ విద్యాలయంపై నిజామా బాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ కావాలనే రాజకీయం చేస్తున్నారని, కేంద్రీయ విద్యాలయంపై రాజకీయాలు మానుకో వాలని, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ నిజామాబాద్ ఎంపీ అరవింద్, ఆయన అనుచరులు చేస్తున్న వ్యాఖ్యల పై స్పందిస్తూ కేంద్రీయ విద్యాలయం 5ఎకరాల స్థలం కేటాయింపుకు కలెక్టర్ సర్వే చేసి డిప్యూటీ కమిషనర్ కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు 10 రోజుల క్రితం సంబంధిత పత్రాలు పంపించారని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం పై ఎంపీ అరవింద్ తీరు మారడం లేదని, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటును కావాలని రాజకీయం చేస్తున్నారన్నారు. కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో 2011 లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశారని, 2017 లో 7 ఎకరాల స్థలంలో ఎల్ఎండికి మార్చారని గుర్తు చేశారు. కేంద్రం దేశంలో ప్రతి జిల్లాకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయటం జరుగుతుందని, జగిత్యాల జిల్లా ఏర్పడ్డ 9 ఏళ్లకు మంజూరు ఇచ్చారన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పాత ఎస్పీ కార్యాలయం కేటాయించడం జరిగిందని, కొన్ని చిన్నపాటి మరమ్మత్తులు కూడా చేపట్టడం జరిగిందని, చల్గల్ లో 5 ఎకరాల లో స్థలం కలెక్టర్ కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు పంపారన్నారని, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. గతంలో వాలంతరి క్షేత్రం సేవలు నామమాత్రంగా ఉండడం వల్ల కోరగానే గత ప్రభుత్వం లో పండ్ల వ్యాపారులకు స్థలం కేటాయించడం జరిగిందని, గతంలో మంత్రి గా చేసిన జీవన్ రెడ్డి హయాంలో సైతం వ్యాపారులు షెడ్లు వేసుకొని వ్యాపారం చేశారని, వారికి కూడా డబ్బులు ఇచ్చారా అని ప్రశ్నించారు. కావాలనే వ్యక్తిగత దూషణలు,వ్యక్తిత్వ హననం చేయటం తగదని, ప్రజలు అన్ని గమనిస్తారన్నారు. డబ్బుల కోసం రాజకీయాలు చేసే వ్యక్తిత్వం తనది కాదని అన్నారు. కేంద్రం చల్గల్ వాలంతరి క్షేత్రం ను శాస్త్రవేత్తలకు, రైతులకు జాతీయ సహజ వ్యవసాయ శిక్షణ కోసం 2025 ఏప్రిల్ 26 న కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి వాలంతరి క్షేత్రం ఉపయోగపడాలని లేఖ పంపిందని, దానిలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రీయ విశ్వవి ద్యాలయం 2 ఎకరాలు, -2లో

## జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**-ఎరువుల గోదాంలు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17:** జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు -2లో

### కోరుట్ల సాగునీటి అభివృద్ధికి

## ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

**ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ రమేష్ బాబును కలిసిన : ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 17 :** కోరుట్ల నియోజకవర్గంలో సాగు నీటి వసతుల అభివృద్ధి, చెరువుల పునరు ద్ధరణ, కాలువల మరమ్మతులు తదితర పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ రమేష్ బాబును కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇరిగేషన్ శాఖ ఆధీనంలోని భూమి నుంచి కేటాయించా లని ఎమ్మెల్యే ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. అలాగే కోరుట్ల నియోజకవర్గంలోని పలు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సాగునీటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిం చాలని కోరారు. ఇబ్రహీం పట్నం మండలం వేములకుర్తి గంగనా లా ప్రాజెక్టుకు రూ.123 లక్షలు, ఎర్రాపూర్ ఇదులకుంట చెరువు మరమ్మతులకు రూ.15.40 లక్షలు మంజూరు చేయాల ని కోరారు. మల్లాపూర్ మండలంలోని రేగుంట మాటు కాలువ పునరుద్ధరణకు రూ.227.80 లక్షలు, వల్గొండ -- జగదేవిపూర్ వాగుపై సర్ప్లస్ వీర్ పునర్నిర్మాణం, బ్రీచ్ మూసివేతకు రూ.95.10 లక్షలు, గొర్రెపల్లి కొత్తకుంట చెరువు పునరుద్ధరణకు రూ.78 లక్షలు, చిట్టాపూర్ పెద్ద చెరువు గండి మూసివే తకు రూ.16.80 లక్షలు మంజూరు చే యాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల మండ లంలోని మాదాపూర్ సమీపంలో కోరుట్ల వాగుపై పాత ఆయకట్టు పునరుద్ధరణ, -2లో

## అంజన్నను దర్శించుకున్న మల్యాల ఎస్ఐ



**చురకలు విలేకరి, మల్యాల,జూన్ 17 :** జగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ స్టేషన్కు నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సందీప్ బుధవారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు ప్రత్యేక పూజలు చేయించారు.ఎస్ఐ సందీప్‌కు అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన వ్యడంపల్లి సర్పంచ్



**చురకలు విలేకరి, మల్యాల, జూన్ 17 :** మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామ సర్పంచ్ గాతం అంజయ్య కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్లో చేరగా, ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మిట్టీ శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా యవజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్,మనాల సర్పంచు పాపారావు, దిండు ప్రవీణ్ అమరేందర్ రెడ్డి, బేక్కం రాజ గంగయ్య, శ్రవణ్, జంపా హరీష్, మహేష్, గుర్రాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పాఠశాలలో అక్షరాభ్యాసం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 17 :** తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.నూతనంగా చేరిన విద్యార్థులను అభినందించి వారితో సర్పంచ్ శోభ రాణి, ప్రధానోపాధ్యాయురాలు ఉమా  అక్షరాలు దిద్దించారు.అనంతరం పుస్తకాలు అందజేశారు.విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య అందుతుందని,యూనిఫామ్, పోషకాహారం అందుతుందని గ్రామస్తులు తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించి ఉచిత విద్యను అందించాలని సూచించారు.

## భట్టిని కలిసిన విజ్జన్న



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 17 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయరమణ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాద్ లోని డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై  తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు  చింతకుంట విజయరమణ రావు చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన

# మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**మొదటి పేజీ తరువాయి...** ,అనుభవం ఉన్న అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు.ఈ సంవత్సరం ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ మిల్క్ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రయాణికులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుందని ఒక్కో మహిళ నెలకు 2-3 వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 గ్యాస్ సబ్సిడీ , సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఉద్యోగ నియామకాలు రైతు భరోసా,రైతు రుణమాఫీ ఎలా ఎన్నో పథకాలు అమలు చేస్తూ  దేశంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం అని తెలిపారు.

అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం డిసెంబర్ 3 2023 న ప్రజల ఆశీర్వాదం తో అధికారంలోకి వస్తె 7 తారీఖు ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.ఆర్టీసీ లో అప్పటి వరకు అపరిష్కృతంగా  ఉన్న అనేక సమస్యలు పరిష్కారం చేశాం.పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేశాం..కొత్త రూట్లలో బస్సులు నడిపిస్తున్నాం.మహిళలకు ఉచిత ప్రయాణమే కాక దేశంలోనే ఆర్టీసీ బస్సులకు యజమానులను చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ నష్టాల నుండి ఆపరేషనల్ లాస్ నుండి లాభాల్లోకి వస్తుంది.దేశంలోనే నెంబర్ వన్ ప్రజా రవాణా తెలంగాణ ఆర్టీసీ 10 వేలకు పైగా ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి.ప్రయాణికులతో మాట్లాడుతుంటే తాము రోజుకు ఉపాధి అవకాశాలు పొందుతూ ఛార్జీలు 200 వరకు ఆదా చేసుకుంటున్నామని తెలిపారు.మహిళల హాస్పిటల్ కి దేవాలయాలకు ఉచితంగా వెళు
_న్నారు.ఆటో కార్మికులు మా ఉద్యమకారులు..  వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది.జూన్ 21 న నీట్ పరీక్ష రాసే వారికి ఉచిత ప్రయాణం అందించాలని ఎన్ ఎస్ యు ఐ  అధ్యక్షుడు వెంకట్ స్వామి కోరారు .ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వారికి హాల్ టికెట్ ఉన్నవారికి ఉచిత ప్రయాణం కల్పిస్తాం..ప్రజా పాలన ప్రభుత్వంలో  విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కోసం ముందుకు వెళ్తుంది.

### కోరుట్ల సాగునీటి అభివృద్ధికి

## ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** ఫీడర్ ఛానల్, గైడ్‌వాల్ నిర్మాణం కోసం రూ.294.30 లక్షలు, కోరుట్ల ఇన్‌స్పెక్షన్ బంగ్లా నిర్వహణకు రూ.11 లక్షలు, సంగెం వద్ద కాకతీయ ప్రధాన కాలువ డి-38 డిస్ట్రిబ్యూటరీ మరమ్మతులకు రూ.19.10 లక్షలు, జోగినపల్లి డి-51 కాలువ డ్రాప్ నిర్మాణ మరమ్మతులకు రూ.9.65 లక్షలు, డి-40 డిస్ట్రిబ్యూ టరీపై స్లాబ్ కల్వర్టు నిర్మాణానికి రూ. 18.70 లక్షలు మంజూరు చేయాలని కోరారు. మెట్‌పల్లి మండలం రాములచెక్కపేట వద్ద ఐఎఫ్ఎఫ్‌సీపై సూపర్ పాసేజ్ వంతెన, ఫుట్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.22.30 కోట్లు, జగ్గాసాగర్ వద్ద హోయిస్ట్ ప్లాట్‌ఫారం, గేట్లు, రెగ్యులేటర్ల మరమ్మతులకు రూ.58 లక్షలు, జగ్గాసాగర్ పెద్ద చెరువు స్లూయిస్ మరమ్మతులకు రూ.9.30 లక్షలు, ఐఎఫ్ఎఫ్‌సీ ఇన్‌స్పెక్షన్ పాత్, డౌల్ బ్యాంక్ మరమ్మతులకు రూ.32 లక్షలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. కోరుట్ల నియోజకవర్గ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ పనులు అత్యంత అవసరమని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదించాలని ఈఎన్‌సీ రమేష్ బాబును కోరినట్లు వెల్లడించారు.

### ఇందిరమ్మ ఇళ్లతో

## పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

**మొదటి పేజీ తరువాయి.....** బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధిగా గృహప్రవేశ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసంలో మంత్రి పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమం లో జూఎిఎ మెంబెర్ వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, దొంగ రాజిరెడ్డి, ఎండపల్లి మండల అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ గూడ రాంరెడ్డి, ఉపసర్పంచ్ విజయ్, ప్రధాన కార్యదర్శి రాజేశం, సర్పంచ్ లు మల్లేశం, లావణ్య -మొగిలి, తిరుపతి,సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, హో?లోజ్ శ్రీనివాస్, శ్రవణ్ రెడ్డి, జితేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**మొదటి పేజీ తరువాయి....** చేయాలని సూచించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు.జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏ డి ఏ నాయక్, జగిత్యాల రూరల్ మండల తహసీల్దార్ హకీం ఉన్నారు.

## కేంద్రీయ విద్యాలయంపై ...

**మొదటి పేజీ తరువాయి....** ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు 10 ఎకరాలు కేటాయించా రన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాలంతరి క్షేత్రంను సహజ వ్యవసాయ ఆర్గానిక్ ఫామ్ కోసం ఉపయోగించాలని ఆలోచన చేస్తున్నాయన్నారు. కేంద్రీయ విద్యాలయం చల్గల్ అని జీవో తేవడం తో ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజల కోరిక మేరకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు 5 ఎకరాల స్థలం కోసం పూర్తి సర్వే సిద్ధం చేసిందని, కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు పంపారన్నారు. ఇప్పటికైె నా కేంద్రీయ విద్యాలయం పై రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, పిసిసి సెక్రెటరీ బండ శంకర్, నాయకులు గట్టు సతీష్, మన్సూర్, చాంద్ పాషా, కొత్తమోహన్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కమల్, బాలముకుందం, దుమల రాజకుమార్, అచ్యుత్ రావు,నారపాక రమేష్, ప్రశాంత్ రావు, భీరం రాజేష్, సాయి, ముఖేష్ ఖన్నా, కూతురు రాజేష్, కృదసు నవీన్, రామకృష్ణ రెడ్డి, నలువల సురేష్, మల్లేశం గౌడ్, శ్రీనివాస్, ఆరుముల్ల పవన్ సత్తన్న, నరేష్, చెట్టే మహేందర్, గంగాధర్ , నాయకులు పాల్గొన్నారు.

### భద్రతా నియమాలు

## తప్పనిసరిగా పాటించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్(గోదావరిఖని): జూన్ 17:** పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సుల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని గోదావరి ఖని ఏసీపీ ఎం. రమేష్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు మరియు బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సును సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు,ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు నైపుణ్యం కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలన్నారు.

# ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేసిన డాక్టర్ ముజీబ్




**చురకలు ప్రతినిధి హైదరాబాద్, జూన్,17 :** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టి.ఎన్.జి.ఓ.ఎస్) సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్) అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వారి సహాయకులకు స్వయంగా ఆహారాన్ని పంపిణీ చేశారు.తన తల్లిదండ్రులు అసద్ ఉద్దీన్,అన్వర్ ఉన్నీస స్మారకార్థం స్థాపించిన అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రతి వారం ఆసుపత్రిలో రోగులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నారు.చికిత్స నిమిత్తం దూర ప్రాంతాల నుంచి వచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదాన కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా మారుతోంది.ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ.ఎస్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శేస్త్ర, హైదరాబాద్ జిల్లా ఈసీ సభ్యులు ముకీమ్ ఖురేషి, ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి యూనిట్ అధ్యక్షుడు శివ కుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, మహ్మద్ వాహిద్, మహ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ హుసేని మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న రోగులకు కడుపునిండా భోజనం పెట్టడం కంటే గొప్ప తృప్తి మరొకటి లేదు. సమాజానికి కొంతైనా తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాను.కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవలు ఇతర సౌకర్యాల గురించి ఆయన ఆరా తీశారు. యూనియన్ తరపున రోగులకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఏడో వార్డ్ ఇన్‌చార్జిగా అబ్దుల్ జాకీర్ నియామకం



**చురకలు ప్రతినిధి కోరుట్ల,జూన్ 17 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింగరావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రైసోద్దీన్ ఏడో వార్డు ఇన్‌చార్జిగా అబ్దుల్ జాకీర్‌ను నియమించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్,సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, రాజగోపాల్, దానిపల్లి గణేష్, దిలీప్, బుర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా సూరినేని అరుణ్‌రావు ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 17 :** కోరుట్ల మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా గుమ్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ సూరినేని అరుణ్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోరుట్ల మండలంలోని ఉపసర్పంచ్‌లు సమావేశమై మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా ఐలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, యూసుఫ్‌నగర్ గ్రామ ఉపసర్పంచ్ బాసవేణి రమేష్‌ను ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా సంగెం గ్రామ ఉపసర్పంచ్ సుధవేణి మహేష్ గౌడ్, కోశాధికారిగా జోగినిపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎల్పుల అంబేద్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లతో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఉపసర్పంచ్‌ల న్యాయపరమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోరుట్ల మండలానికి చెందిన ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సామాజిక సేవలకు గుర్తింపుగా మహ్మద్ ముజాహిద్‌కు ఘన సన్మానం




**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 17:** సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న కోరుట్లకు చెందిన సంచార ముస్లిం తెగల సంఘం సలహా దారు, ప్రముఖ సామాజిక కార్యకర్త మహ్మద్ ముజాహిద్‌కు హైదరాబాద్‌లో సన్మానం లభించింది. మంగళవారం రాత్రి రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. పూర్ణచందర్ రావు, నిరంజన్, రమేష్, వహీద్ తదితర ప్రముఖులు పాల్గొని మహ్మద్ ముజాహిద్‌ను అభినందించారు.మైనారిటీల హక్కుల పరిరక్షణ,విద్యా ప్రోత్సాహం,ఆరోగ్య అవగాహన,సామాజిక న్యాయం సాధనతో పాటు ప్రజాసమస్యల పరిష్కారంలో ఆయన అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని వక్తలు కొనియాడారు.వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సమాజా భివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయ మని పేర్కొన్నారు. సన్మానం అందుకున్న మహ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ తనపై చూపిన గౌరవానికి నిర్వాహకులు, ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## బిఎల్‌ఓ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం,జున్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని రైతు వేదిక లో బుధవారం బిఎల్ఓ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ ఆదేశాల మేరకు, భూతు స్తాయి అధికారి,బిఎల్ ఓ .సూపర్.వైసర్ భూత్ స్తాయి ఏజెంట్ లకు జులై 01 అర్హత తేదీగా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమం లో తీసుకోవలిసిన జాగ్రతలు మరియు షెడ్యూల్ వివరములు, ఫారం 6,7,8 లను నింపు విధానం పై ప్రత్యక శిక్ష కార్యక్రం 25.06.2026 నుండి 24-07-2026 వరకు ఇంటి -ఇంటికి తిరిగి ఫారంలను పంపిణీ,తిరిగి నింపిన ఫోరంలను తీసుకొనుట జరుగును.ఇట్టి కార్యక్రమం లో భూత్ స్తాయి ఏజెంట్ (బిఎల్ ఎ)ల పాత్ర విశేసమైనదని,వీరి ద్వారా అన్ని పోలింగ్ భూతులలో ఇట్టి ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం జరుపుకోనుటకు అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు.మాస్టర్ ట్రైనర్ వెన్న వినోద్, డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్ సిబ్బంది,బిఎల్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన నిర్వహణ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జున్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో వేసవి సెలవుల సమయంలో జనగణన తొలి దశ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ పి ఆర్ టి యు టి ఎస్ మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల తహసిల్దార్ బి.ఎస్.ఎస్ వరప్రసాద్ ను కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు జెయన్ అశోక్, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, జి ల్లా కార్యదర్శి ఈ. శ్రీధర్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్. మహేష్, తిరుపతి నాయక్, మండల అసోసియేట్ అధ్యక్షుడు శివ కళ్యాణ్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తూరి రాజ్కుమార్, లిం గయ్య, సభ్యులు రంజిత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు విద్యుత్ బాకాయిలు చెల్లించాలి

### -ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జున్ (17) :** విధ్యుత్ వినియోగదారులు తాము వినియెగించుకున్న విధ్యుత్ కు సంబదిత బాకాయిలు సకాలంలో సంస్థకు చెల్లించి సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతిష్ అన్నారు.మండలంలోని వేములకుర్తి గ్రామంలో బుధవారం విధ్యుత్ శాఖ అధ్వర్యంలో విజిలెన్స్ వింగ్ అద్వర్యం లో బకాయిల వసుల్లు జిల్లా అదికారి సుదర్శనం,డివిజన్‌విద్యుత్‌శాఖ అధికారి మధుసుధన్, మల్లపుర్ సబ్ డివిజన్ అదికారి అమర్ నాథ్ అదేశాల మేరకు గ్రామంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ వినియోగదారులను ఇంటింటికి వెళ్ళి కలిసి కలిశారు.ఎఇ మాట్లాడుతూ వినియోగదారుల కోసం విద్యుత్‌శాఖ నాణ్యమైన విద్యుత్‌ను అందచేస్తుదని,సంస్థకు వాడుకున్న విధ్యుత్ బకాయిలు ఓవర్ డియు కాకుండా వెంటనే చెల్లించాలన్నారు. బకాయిల వసూళ్లకోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌శాఖపై ఒత్తిడి పెంచుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఎఈ వినియోగదారులను కోరారు. ఈకార్యక్రమంలో జెఎఓ తిరుపతి రావు,సబ్ ఇంజనీర్ లు రాజేష్ నాయక్,సుర్యభగవాన్,లైన్ ఇన్ఫెక్టర్ నల్లల ఫ్రాంక్లిన్,లైన్ మెన్ కోలిపాక రాజు,ఎఎల్‌ఎంలు ఎస్కిల మహేష్, చంద్రశేఖర్,పిట్టెల శ్రీధర్,విజిలెన్స్ వింగ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, ఈదురుగాలులపై
# ఎన్పిడిసిఎల్ హైపర్ యాక్షన్ ప్లాన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 :** వర్షాకాలంలో ఈదురుగాలులు,భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అడ్వాన్స్ యాక్షన్‌ప్లాన్ను చేపట్టామని ఎన్పీడీసీఎల్ జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సాంకేతిక టెక్నాలజీ సాయంతో విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడమే హైపర్ యాక్షన్ ప్లాన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సిక్స్- స్టెప్ ఫార్ములా విద్యుత్ అంతరాయాలను అధిగమించ దానికి సంస్థ రూపొందించిన ఆరు అంచెల వ్యూహాత్మక క్రమాన్ని ఆయన వివరించారు. కంట్రోల్ రూమ్ అలర్ట్, ప్రధాన కార్యాలయంలోని ప్రత్యేక సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ, బాధ్యతల కేటాయింపు,ముందస్తు సమీకరణ,సమస్యలు రాకముందే క్షేత్రస్థాయికి కావలసిన అదనపు సిబ్బందిని,అవసరమైన లైన్ మెటీరియల్ను సిద్ధంగా ఉంచడం, వేగవంతమైన సమాచారం,ఎక్కడ విద్యుత్ నిలిచిపోయినా ఖచ్చితమైన సమాచారాన్ని వేగంగా సేకరించి, సంబంధిత టీమ్లకు చేరవేయడం, పటిష్ట వ్యూహం,సమాచారం అందిన వెంటనే సిబ్బందిని,సామాగ్రిని ఏ ప్రాంతానికి ఎంత అవసరమో ప్లాన్ చేసి తరలించడం,యుద్ధప్రాతిపదికన పనులు,ఫీల్డ్ పనులను అత్యంత వేగంగా,భద్రతా ప్రమాణాలతో పూర్తి చేయడం,ఫైనల్ రీస్టోరేషన్, నిర్దేశిత సమయం (టార్గెట్ టైమ్) లోపల వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం,స్మార్ట్ టెక్నాలజీ, డ్రోన్ల అప్లికేషన్ టెక్నాలజీ వాడకంలో ఎన్పీడీసీఎల్ మరో అడుగు ముందుకు వేస్తూ ఎస్ సిఏడిఏ,జిఐఎస్, ఓఎంఎస్ డేటా వ్యవస్థలను కృత్రిమ మేధ (ఏఐ) తో అనుసంధానించిందన్నారు. 7-21 రోజుల ముందే అలర్ట్:ఫీడర్లలో భవిష్యత్తులో రాబోయే సాంకేతిక లోపాలను 1 నుండి 3 వారాల ముందే ఏఐ గుర్తిస్తుందని,వాతావరణ మార్పుల బట్టి విద్యుత్ డిమాండ్ ఎలా ఉండబోతుందో ముందే ఊహించి సరఫరాను మేనేజ్ చేయవచ్చని, మనుషులు వెళ్లలేని అటవీ ప్రాంతాలు లేదా ఇరుకైన ప్రదేశాలలో లైన్ల పర్యవేక్షణ,నష్టాల గుర్తింపు కోసం డ్రోన్లను వాడుతున్నారన్నారు. జీపీఆర్ఎస్ ఎమర్జెన్సీ వాహనాల సమస్యల పరిష్కారానికి ప్రతి సర్కిల్లో ప్రత్యేక వాహనాలను రంగంలోకి దించారని, ఈ ప్రత్యేక వాహనాల్లో మరమ్మతులకు అవసరమైన అన్ని రకాల సామాగ్రి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, వీటికి జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ఉండటం వల్ల, కంట్రోల్ రూమ్ నుండి లొకేషన్ను నేరుగా మ్యాప్ చేసి, సిబ్బందిని అతి తక్కువ సమయంలో స్పాటు పంపే వీలుంటుంది. ఈ సరికొత్త హైపర్ యాక్షన్ ప్లాన్ వల్ల వర్షాకాలంలో వినియోగదారులకు అంతరాయాలు చాలా వరకు తగ్గుతాయని ఎస్ఈ తెలిపారు.

# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి

### -సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 17 :** రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడినా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో వయోధికుల వేధింపుల నివారణ పక్షోత్సవాల సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రంలో వృద్ధుల ఆత్మ హత్యలు, పిల్లల వేధింపులు -అభద్రత నివారణ అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు.కొడుకులు, కూతుర్లు పోషించక పోవడం,ఆస్తులు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించు కోవడం,ఇంట్లోంచి వెళ్లగొట్టడం, కొడుకులు,కోడళ్ళు వేధింపులకు, హింసలకు గురి చేస్తే తమను ఆశ్రయించాలని సూచించారు.వేధింపుల సంఘటలు జరిగినప్పుడు తమను ఆశ్రయిస్తున్న వృద్ధుల పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు.వారు వినని పక్షంలో ఆర్డీవోలకు, కలెక్టర్ కు ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయిస్తున్నామన్నారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, ఎండి. యాకూబ్,పబ్బా శివానందం, వొజ్జల బుచ్చిరెడ్డి,వివిధ యువజన, మహిళా సంఘాల జగిత్యాల,కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేజీబీవీ బోధనేతర సిబ్బంది, కార్మికుల సమస్యలు పరిష్కారించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 17 :** కేజీబీవీ బోధనేతర సిబ్బంది, కార్మిక సంఘం (టియుసిఐ అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి బోధనేతర సిబ్బంది, కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా అధ్యక్షురాలు గొర్రె లస్మక్క మాట్లాడుతూ కేజీబీవీ బోధనేతర సిబ్బందికి కనీస వేతనాన్ని రూ.25,000కు పెంచాలని, ఉద్యోగులకు పీఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, ప్రభుత్వం నుంచి అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, నైట్ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. కేజీబీవీలు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ అయిన చోట్ల అదనంగా బోధనేతర సిబ్బందిని, కార్మికులను నియమించాలనీ డిమాండ్ చేశారు. వినతులను స్వీకరించిన డీఈఓ మాట్లాడుతూ జిల్లా పరిధిలో పరిష్కరించగల అంశాలపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం నాయకులు డీఈఓను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల జమున, కావ్య, అజీరా స్వరూప, సుంకం సుజాత, మల్లవ్వ, జీవలత,విజయ,సంతోష, పద్మ, లక్ష్మి, కళావతి, హారతి, జమున, లక్ష్మి, హనుమవ్వ, లావణ్య, సఫియా, జమున, శ్యామల, ఉయ్యాల కావ్య, రాజ్యలక్ష్మి, లావణ్య, శంకరవ్వ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మల్యాల, జూన్ 17 :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సమేతం గా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ఆలయ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా,ఆలయ సూపరిండెంట్ చంద్ర శేఖర్ శేషవస్త్రాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి కపీందర్,ఉపప్రధాన అర్చకులు, చిరంజీవి,ముఖ్య అర్చకులు పెద్ద రాము, అభిలాష్, శ్రీకాంత్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్,రాజేందర్ రెడ్డి లు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం గుడిసెల రీ-వెరిఫికేషన్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి కోరుట్ల,జూన్, 17 :** కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు – గుడిసెల రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా గుడిసెల సర్వే రీ-వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు కోరుట్ల మండల వ్యాప్తంగా ప్రాథమిక యాప్ సర్వేలో గుర్తించిన 94 గుడిసెల వివరాలను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలిస్తున్నారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియలో లబ్ధిదారుడు ప్రస్తుతం అదే గుడిసెలో నివసిస్తూ ఉండాలని ఆ గుడిసె వంటగదితో కూడిన పూర్తి నివాస గృహంగా ఉండాలని అధికారులు పరిశీలిస్తున్నారు.అలాగే సంబంధిత కుటుంబానికి మరెక్కడా సొంత పక్కా ఇల్లు ఉండకూడదని లబ్ధిదారులు తప్పనిసరిగా అదే గ్రామానికి చెందిన వారై ఉండాలని నిబంధనలు పేర్కొంటున్నాయి.ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ గజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన అనంతరం గ్రామ సభ తీర్మానం (రిజల్యూషన్) ఆధారంగా అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ఖరారు చేసి ఉన్నతాధికారుల లాగిన్‌కు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రవళికతో పాటు జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూన్ 17 :** గ్రామీణ ప్రాంతంలోని అంగన్వాడీ సేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ హేమలత అన్నారు. బుధవారం మండలంలోని అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పాటిమీది తండాలో అంగన్వాడి సూపర్వైజర్ హేమలత ఆధ్వర్యంలో చిన్నారుల మెదడు అభివృద్ధి మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలు మరియు మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సర్పంచ్ అపావత్ రాజు,ఉప సర్పంచ్ రమేష్, పంచాయతీ సెక్రెటరీ వినయ్ కుమార్ మరియు అంగన్వాడి టీచర్ ప్రమీల పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు సిమెంట్ ఇటుక పడి మహిళ మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 17 :** ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ ఇందిరమ్మ కాలనీలో కోతులు ఆడుతున్న క్రమంలో దాబా పై నుండి ప్రమాదవశాత్తు సిమెంట్ ఇటుక దాబా క్రింద ఉన్నా మహిళా పై పడటంతో ధర్మపురి పట్టణానికి చెందిన కొనపర్తి పద్మ (50) అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉండగా, భర్త నంది చౌక్ వద్ద ఇస్త్రీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సంఘటన స్థలాన్ని ధర్మపురి రెండవ ఎస్సై రవీందర్ పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కోర్కల్‌లో ఇసుక రీచ్‌ను ప్రారంభించిన వొడితల ప్రణవ్

**-స్వయం ఉపాధి వైపు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 17 :** ఇసుక విషయంలో గత ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరించి సంవత్సరానికి 400 కోట్ల ఆదాయం తీసుకొస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి కల్పిస్తూ సుమారు పదకొండు (1100) వందల కోట్ల పై చిలుకు ఆదాయాన్ని ప్రణాళిక బద్ధంగా ఆదాయాన్ని ప్రభుత్వానికి సమకూరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం మండలంలోని కోర్కల్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రజలకు అందుబాటు లో ఉండేలా ప్రారంభించారు.ఈ సందర్భంగా కోర్కల్ గ్రామంలో ప్రసిద్ధ మహిమకలిగిన లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ప్రభుత్వం సూచించే యాప్ విధానాలు పాటించి ఇసుక సరఫరా చేసుకోవాలని కోరారు. కోర్కల్ గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పూదరి రమ్య క్రిష్ణ అనిల్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సాహెబ్ హుసేన్, గంగాడి తిరుపతిరెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి,వావిలాల సత్యనారాయణ,జగన్ రెడ్డి, ఎల్లారెడ్డి ,చిన్నాల ఐలయ్య,నల్ల కొండల్ రెడ్డి, రేగుల తిరుపతి రాజ్ కుమార్ ,మర్రి కుమార్ ,ట్రాక్టర్స్ ఓనర్స్ , డ్రైవర్లు నాయకులు పాల్గొన్నారు.

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పారితోషికం పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 17 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు నారాయణపూర్ సేవా సంస్థ సభ్యులు తల్లిదండ్రులకు నగదు పంపిణీ చేసి సన్మానించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆకునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన నారాయణపూర్ సేవా సంస్థ నిర్వహించిన కార్యక్రమం మండలంలో అందరికీ ఆదర్శంగా నిలిచింది. గ్రామానికి చెందిన విద్యావేత్తలు 15 మంది సభ్యులుగా నారాయణపూర్ సేవా సంస్థగా ఏర్పడి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు.అందులో భాగంగా ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతిని అందించి విద్యార్థులను ప్రోత్సహించారు.కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత,కాళోజీ పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ పదవ తరగతిలో 550 కి పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు పదివేల రూపాయల నగదు పురస్కారం అందించి వారి తల్లిదండ్రులను విద్యార్థులను అభినంది శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నల్లమిల్లి భాస్కర్ మాట్లాడుతూ తనకంటే ఎత్తుకు ఎదిగి నారాయణపూర్ గ్రామానికి ప్రపంచ స్థాయిలో పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.అందుకు తాను బ్రతికున్నంత వరకు పాఠశాలకు ఎలాంటి అవసరం ఉన్న వెన్నంటి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమం మండలానికే ఆదర్శంగా నిలవగా ఇందులో ఎంఇఓ గాలిపల్లి కృష్ణహరి, సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, కాంప్లెక్స్ హెచ్ ఎం మనోహర చారి,ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు తాళ్ళపల్లి భాగ్యమ్మ, నారాయణ పూర్ సేవాసంస్థ అధ్యక్షులు మోతె దేవిరెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. దేవరాజు, లాలా శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ ఉష, నారాయణరెడ్డి, ప్రముఖ కవి మద్దికుంట లక్ష్మణ్, నారాయణపూర్ గ్రామ వాసి డిప్యూటీ తాసిల్దార్ బుర్కా గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 17 :** కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద రోడ్ల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయీద్ అన్వర్ తెలిపారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి గాను ఉపాధి హామీ పథకంలో ఈ నిధులు మంజూరయ్యాయి. గొల్లపల్లి ఐదు లక్షల, గుండారం 5 లక్షల రూపాయలు, కమాన్ పూర్ వేర్వేరుగా ఐదు లక్షల చొప్పున 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. నాగారం 5,00000 లింగాల 5 లక్షలు, వీరపల్లి 5 లక్షల రూపాయలు, రొంపి కుంట ఐదు లక్షల రూపాయలు, సిద్ధి పల్లె ఐదు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. కాగా ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు చేశారు. నిధులు మంజూరు కి కృషి చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బామ్లా నాయక్ తండ ఐదు లక్షల రూపాయలు, కన్నాలకు 5 లక్షల రూపాయలు, జీడి నగర్ కు 5 లక్షల రూపాయలు, రానాపూర్ కు 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.

# సామూహిక అక్షరాభ్యాసం



**-నోట్ బుక్స్ పంపిణీ**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జున్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామం లో ప్రభుత్వ పాఠశాల లో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది.విధ్యర్డులకు సాముహిక అక్షర బ్యాసం చేయించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లింగంపల్లి లక్ష్మి, డబ్బా సర్పంచ్ పుప్పాల లక్ష్మి , ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్, నాయకులు దెశెట్టి జీవన్, మాజీ వి. డి. సి చైర్మన్ జాన శంకర్, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్, గైని జ్యోతి, వేముల మౌనిక, అంగన్వాడీ టీచర్ సుందరగిరి గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా 36వ వార్షికోత్సవ వేడుకలు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 17 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో గల సాయిబాబా 36వ ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఉదయం బాబా చిత్రపటంతో గ్రామంలో ఊరేగించారు భక్తులందరూ భజనలతో ఊరేగింపు తీయగా మహిళలు మంగళ హారతులతో బాబాను దర్శించుకున్నారు ఆలయం చేరుకోగానే అర్చకులు శివ శాస్త్రి. అనుపం తివారి శైలేంద్ర తివారి హోమం చేసి పూర్ణాహుతి కావించారు కీర్తి శేషులు ఎరే లచ్చయ్య ఆలయ నిర్మాణం చేయగా వారి కుమారుడు ఏరే నర్సయ్య ప్రతి సంవత్సరం వార్షికోత్సవం చేస్తూ భక్తులకు అన్నదానం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎరే నర్సయ్య ధర్మవ్వ తోపాటు ఎరే కిషన్ దంపతులు హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు ఇందులో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి ఉషశ్రీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఉపాధ్యక్షుడిగా బుద్దారి బుచ్చన్న



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి) జూన్ 17 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా బుద్ధార్ధి బుచ్చన్న ఎంపికయ్యారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 2026-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని నియమించింది. ఇందులో భాగంగా క్లబ్ ఉపాధ్యక్షుడిగా ప్రముఖ సామాజిక సేవకుడు లయన్ బుద్దారి బుచ్చన్న నియమితుల య్యారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, నాయకులు మాట్లాడుతూ బుచ్చన్న సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన బుచ్చన్న గారు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన క్లబ్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ ప్రతిష్టను మరింత పెంపొందించేలా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ నియామకాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 17 :** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేర్పించడానికి ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ అడ్మిషన్లు పెంచటానికి కృషి చేయుచున్నారు. కళాశాలలో గల మౌలిక వసతులను మరియు బోధన అనుభవం గురించి వివరించుచున్నారు.అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వెంటనే ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేయుచున్నారు.

# ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 17 :** నిర్మల్ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఈరోజు భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి,ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యల ను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం లో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసు కోవడం జరిగింది.ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా,భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి,ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా గృహప్రవేశ విందులో స్టీల్ ప్లేట్లు

**-పర్యావరణ పరిరక్షణలో ముందు వరసలో బొప్పాపూర్ ఆదర్శం**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 17 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఇటీవల ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లను నిషేదిస్తు స్టీల్‌ప్లేట్లు గ్లాసులను వాడాలని గ్రామపంచాయతీలో సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గం తీర్మానించడం జరిగింది. కాగా గ్రామస్తురాలు ఎల్లారెడ్డిపేట మండలం మాజీ ఎంపీపీ మార్పు రాజిరెడ్డి సతీమణి మార్పు విజయలక్ష్మి ఇటీవల మరణించారు ఆమె జ్ఞాపకార్థం 2500 ప్లేట్లు,2500గ్లాసులను వారు గ్రామపంచాయతీకి అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు వారివారి గృహాలలో శుభ కార్యాలకు ఇట్టి స్టీలు ప్లేట్లు వినియోగించుకుంటూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఇదే విధంగా గ్రామంలో ఎలాంటి శుభకార్యాలకైనా స్టీలు ప్లేట్లు వాడుకోవాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి, పాలక వర్గం కోరుతున్నారు.

## మండలంలో కిలో మటన్ 800 రూపాయలైతే
# ఎల్లారెడ్డిపేటలో కిలో మటన్ 900 రూపాయలు

**-గొర్రె మాంసాన్ని మేక మాంసంగా విక్రయాలు**
**-గొర్రె తోక కట్ చేసి ఫెవికిక్ తో మేక తోక అతికించి మేక మాంసంగా విక్రయాలు**
**-ఇంత జరుగుతున్న పట్టించుకునే వారే లేరు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 17 :** సండే వచ్చిందంటే చాలు సండే స్పెషల్ పేరుతో మటన్ చికెన్ షాపుల ముందు జనం క్యూలు కడుతుంటారు మటన్ చికెన్ షాపులన్నీ జనంతో కిటకిటలాడుతుంటాయి.అంత జనం పండుగల పూట కూడా కనిపించరు.నాన్ వెజ్ ప్రియులకు ముక్క లేనిదే ముద్ద దిగదు కొందరికి మరికొందరికైతే డైలీ తినేందుకు కూడా వెనుకాడరు.వ్యాపారులు గొర్రె పొట్టేల్ల మేక పోట్టేల్ల మాంసాలు అమ్ము తుంటారు.ప్రజలు ఎవరికి నచ్చిన మాంసాన్ని వారు కొనుగోలు చేసుకొని పోతుంటారు ,కాగా గొర్రె మాంసానికి డిమాండ్ తగ్గిపోయింది. గొర్రె మాంసాన్ని కొనేందుకు ప్రజలు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించడం లేదు. దీంతో వ్యాపారులు ఎక్కువ లాభాల కోసం ముసలి ఆడ గొర్రెల నాసిరకం మాంసాన్ని వ్యాపారులు మేక మాంసంగా ప్రజలకు అంటగడు తున్నట్లు ప్రజలు ఆరోపిస్తు న్నారు.పశుసంవర్ధకశాఖ అధికారులు ధ్రువీకరించిన తరువాతే అట్టి మాంసాన్ని మాత్రమే విక్రయించాలని పశుసంవర్ధక శాఖ మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ,నిబంధనల ఉల్లంఘనలు జరుగుతు న్నాయి.పొట్టేలు మాంసానికి గొర్రె మాంసానికి మధ్య తేడాలుంటా యని పైలేరియా ప్రసూతి అయినా స్త్రీలకు గర్భిణీ స్త్రీలకు అనారోగ్యంగా ఉన్నవారికి గొర్రెల మాంసము తినబెట్టవద్దని అది తింటే అనారోగ్యానికి గురి అవుతారని పశు సంవర్ధక శాఖ అధికారులు పెద్దలు హెచ్చరిస్తున్నారు. కొందరు వ్యాపారులు చనిపోయిన గొర్రె మేకల అమ్మకాలను సాగిస్తు న్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో ఇటీవల వ్యాపారులు పెంచిన కిలో మాంసం ధర900 వెంటనే తగ్గించాలని ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని గొర్రె మేకల పొట్టేళ్ల మాంసాన్ని మాత్రమే విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని ఫేవీ కిక్ తో అతికించి విక్రయించే వ్యక్తులను గుర్తించి చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గోశాలలో ఘనంగా మహా చండీయాగం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 17 :**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల పరిధిలోని బుగ్గ గూడెం గ్రామ శివారులో గల గోవర్ధన గోశాలలో బుధవారం పెద్దపల్లి వెంకటరమణాచారి బృందం ఆధ్వర్యంలో మహా చండి యాగాన్ని వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. మందమర్రి కి చెందిన రామటేంకి పోషం ఈ ప్రాంతంలో మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తూ గోవులను రక్షిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రజలుకు,గోవులకు శాంతి చేకూర్చాలని ఉద్దేశంతో గోశాలలో మహా చండీయాగాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు పోశం తెలిపారు. మహా చండీయాగంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

# పేద ప్రజలకు అండగా ఉండేది మోడీ ప్రభుత్వమే

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్(పాలకుర్తి) జూన్ 17 :** భారతదేశంలో పేద ప్రజలకు అండగా ఉండేది మోడీ ప్రభుత్వమే అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల లోని బోడగుట్ట కన్నాల గ్రామ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామస్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి ఉపాధి హామీ పథకం గురించి నరేంద్ర మోదీ ప్రభుత్వం పాలన అందిస్తున్న పథకాల గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మరియు బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాలకుర్తి మండల్ కన్నాల జీడీ నగర్ లో కమాన్ పూర్ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ మండల్ జనరల్ సెక్రెటరీ పంతాకాని విశ్వతేజ మండల్ జనరల్ సెక్రెటరీ కంకటి శ్రీనివాస్ కోమిరే లక్ష్మణ్ మబ్బు సాయి కిరణ్. శ్రీకాంత్ సాయి రోషన్.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెద్దమ్మ,పెద్దిరాజుల కళ్యాణానికి రావాలని సిఐకి ఆహ్వాన పత్రిక




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 17 :** ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19,20వ తేదీన నిర్వహించ తలపెట్టిన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి రావాలని ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్‌కు ఎస్సై రాహుల్ రెడ్డికి బుధవారం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కనకట్ల మహేందర్ కనకట్ల తిరుపతి కనకట్ల అరుణ్ ప్రభాకర్‌లు ఆహ్వాన పత్రిక అందజేశారు.

# క్రమశిక్షణకు నిదర్శనం శిశు మందిర్

**-మున్సిపల్ వైస్ చైర్మన్**




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 17 :** ఈ రోజు బాగులవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి శిశు మందిర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గారు గౌరవ అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్‌ను ప్రారంభించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణను అలవర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,ఎంపి గోడం నగేష్, కౌన్సిలర్లు,డాక్టర్స్ మరియు స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 17 :** ప్రభుత్వం ఉచిత మెరుగైన విద్య అందిస్తుందనీ,యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి తెలిపారు.జూన్ 17న యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి మాట్లాడుతూ కళాశాలలో ఈసారి 64 శాతం ఉత్తీర్ణత సాధించామని విశాలమైన తరగతి గదులున్నాయనీ,ఆర్.ఒ మినరల్ వాటర్ సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారనీ,ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డులద్వారా సి.సి పర్యవేక్షణలో, ఆధునాతన సైన్స్



పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామనీ,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామనీ, ఎస్సీ,ఎస్టీ, బి.సి, ఈ.బి.సి, మైనారిటీ స్కాలర్షిప్ సౌకర్యం కలదనీ, విశాలమైన క్రీడా ప్రాంగణం కలదనీ, జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలా( జె.ఇ.ఇ) మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయనీ, హాజరుకై ముఖగుర్తింపు (ఎఫ్.ఆర్.ఎస్) ఉంటుందనీ,ఎన్.ఎస్.ఎస్ ద్వారా సామాజిక సేవకులుగా తయారవుతారనీ,సర్టిఫికెట్స్ ఉద్యోగాల్లో ఉపయోగపడుతాయనీ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగా, మెడిటేషన్,టెలీమానస్, ఆంటీ డ్రగ్, ఒత్తిడి తగ్గించడానికి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయనీ, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడుతాయనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచిత విద్య అందించబడుతుందనీ కళాశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు చేరాలని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు.అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, లైబ్రరీ ఇంచార్జీ వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత ,నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్గొండి సౌమ్య, అగోలం గౌతమీ , బోధనేతర సిబ్బంది వి.విమల్ కుమార్ ,కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా చాకెపల్లి ముందడుగు

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 17 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని చాకెపల్లి గ్రామంలో సర్పంచ్ జాంబి మౌనిక ఆధ్వర్యంలోపర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో గ్రామపంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి బదులుగా దీర్ఘకాలం ఉపయోగపడే స్టీల్ వస్తువులను కొనుగోలు చేసి ప్రజా అవసరాలకు వినియోగంలోకి తీసుకువచ్చింది.ఈ




కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల తగ్గుదలతో పాటు గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటానికి దోహదపడుతుంది. అలాగే ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది.గ్రామాన్ని "ప్లాస్టిక్ రహిత గ్రామం"గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తపాస్ గారు వార్డ్ మెంబర్లు జంబి కమల గారు జంబి భీమయ్య గారు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఇకపై మురుగునీటి శుద్ధి

## -రూ.45 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 17 :** మునిసిపాలిటీల్లో పెరుగుతున్న జనాభా, నిత్యం వెలువడుతున్న మురుగునీరు నేపథ్యంలో నీటిని శుద్ధి చేసి పర్యావరణాన్ని కాపాడేందుకు మురుగునీటి శుద్ధి ప్లాంట్లను (సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి మునిసిపల్ శాఖ నుండి ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ ప్లాంట్ ఏర్పాటుకు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.45 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. హుజురాబాద్ లో రెండు ప్లాంట్లు,జమ్మికుంటలో ఒక ప్లాంట్



Annexure I (A)
Sewerage Projects in 101 ULBs in the State of Telangana under SBM 2.0
PACKAGE I (ADILABAD, KARIMNAGAR & WARANGAL PH DIVISIONS)

| Sl.no | Name of the ULB | District | Capacity of Proposed STPs in Phase I under SBM 2.0 STP 1 | STP 2 | Total STP capacity | Total No. of STPs in the ULB |
|---|---|---|---|---|---|---|
| ADILABAD DIVISION | | | | | | |
| 1 | Bhainsa | Nirmal | 6.00 | | 6.00 | 1 |
| 2 | Nirmal | | 10.00 | 1.50 | 11.50 | 2 |
| 3 | Khanapur | | 2.30 | | 2.30 | 1 |
| Sub Total | | | 18.30 | 1.50 | 19.80 | 4 |
| 4 | Bellampally | Mancherial | 6.50 | | 6.50 | 1 |
| 5 | Mandamari | | 6.00 | | 6.00 | 1 |
| 6 | Manchiriyal | | 8.00 | 2.00 | 10.00 | 2 |
| 7 | Kyathanapally | | 4.00 | | 4.00 | 1 |
| 8 | Luxettipet | | 3.00 | | 3.00 | [illegible] |
| 9 | Chennur | | 3.00 | | 3.00 | |
| 10 | Naspur | | 8.50 | | 8.50 | 1 |
| Sub Total | | | 39.00 | 2.00 | 41.00 | 8 |
| 11 | Kagaznagar | Komaram Bheem | 6.70 | | 6.70 | 1 |
| Sub Total | | | 6.7 | 0 | 6.70 | 1 |
| ADILABAD DIVISION (Total of 11 ULBs) | | | 64.00 | 3.50 | 67.50 | 13 |
| KARIMNAGAR DIVISION | | | | | | |
| 12 | Jagtial | JAGTIAL | 2.00 | 10.00 | 12.00 | 2 |
| 13 | Korutla | | 8.60 | | 8.60 | 1 |
| 14 | Metpally | | 6.10 | | 6.10 | 1 |
| 15 | Dharmapuri | | 2.00 | | 2.00 | 1 |
| 16 | Raikal | | 1.20 | 1.00 | 2.20 | 2 |
| Sub Total | | | 19.90 | 11.00 | 30.90 | 7 |
| 17 | Huzurabad | Karimnagar | 2.50 | 3.50 | 6.00 | 2 |
| 18 | Jammikunta | | 5.00 | | 5.00 | 1 |
| 19 | Kothapalli | | 1.40 | | 1.40 | 1 |
| 20 | Choppadandi | | 2.40 | | 2.40 | 1 |
| Sub Total | | | 11.30 | 3.50 | 14.80 | 5 |
| 21 | Peddapalli | Peddapalli | 4.90 | 0.80 | 5.70 | 2 |
| 22 | Sultanabad | | 3.00 | | 3.00 | 1 |
| 23 | Manthani | | 3.00 | | 3.00 | 1 |
| Sub Total | | | 10.90 | 0.80 | 11.70 | 4 |

10/26

ఏర్పాటు చేస్తారని వివరించారు. తమ విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని మంజూరు చేశారని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్లాంట్ల ద్వారా మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అవుతుందని తెలిపారు. మునిసిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# అడవి పంది మాంసం స్వాధీనం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 17 :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం వరిపేట,ముత్యంపల్లి గ్రామానికి చెందిన గుండేటి శ్రీధర్, దుర్గం శంకర్ ఇంట్లో నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం సోదా చేయగా అడవి పంది మాంసం లభ్యమైందని బెల్లంపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పూర్ణచందర్ తెలిపారు. సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా మందమర్రి పట్టణానికి చెందిన కందిలి సంజీవ్,కందిలి అనిల్ అనే వ్యక్తులు వేటమాంసాన్ని అమ్మినట్లు చెప్పారన్నారు.సదరు వ్యక్తులను విచారించగా మంగళవారం రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తి శివారులో అడవిపందిని చంపి,ఆ మాంసాన్ని దుప్పి మాంసం అని నమ్మించి అమ్మినట్టు చెప్పారన్నారు. అడవి పందిని చంపిన ప్రదేశంలో అడవిపంది తోలు,కాళ్లు,కొంత మొత్తం లో మాంసాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను బెల్లంపల్లి అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఎఫ్ ఆర్ వో పూర్ణ చంద్ర తెలిపారు. హోదాలలో డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్లు డి. రాంబాబు, ఎం.లావణ్య,శ్రీ సత్యనారాయణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సిహెచ్ యుగేందర్, బీట్ ఆఫీసర్ లు బి .రాజేష్, సిహెచ్ .శ్రీధర్ లు పాల్గొన్నట్లు తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## - 6 మంది అరెస్ట్



**చురకలు ప్రతినిధి కోరుట్ల,జూన్ 17 :** నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల ఎస్ ఐ చిరంజీవి బుధవారం ఐలాపూర్ గ్రామ శివారులో దాడులు నిర్వహించి అక్రమంగా పేకాట ఆడుతున్న 6 మందిని పట్టుకున్నారు.పోలీసులు వారి వద్ద నుంచి పేకాట నిర్వహణకు ఉపయోగించిన నగదు రూ.12,280, 6 మొబైల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా పేకాట వంటి జూద కార్యకలాపాలు చట్టవిరుద్ధమని ప్రజలు ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరుట్ల పోలీసులు సూచించారు. అలాగే అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ ఐ చిరంజీవి విజ్ఞప్తి చేశారు.

# దేవతల విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 17 :** జగిత్యాల పట్టణంలోని 6వ వార్డు గోవిందుపల్లిలో బుధవారం సార్గమ్మ,మేర్గమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీటి లక్ష్మీనారాయణ,అక్షయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణాశాఖ అధికారుల స్పెషల్ డ్రైవ్

## -స్కూల్ బస్సులు, ఆటోల పత్రాల పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 :** పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బుధవారం జగిత్యాల జిల్లాలో రవాణాశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్కూల్ బస్సుల, ఆటోల పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సుల ఫిట్నెస్, ఇతర భద్రత అంశాల పత్రాలను పరిశీలించి పలు సూచనలు చేసి, పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను తీసుకెళ్తున్న వారికి జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని రెండు స్కూల్ బస్సులను అధికారులు సీజ్ చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ స్కూల్ బస్సుల, ఆటోల ఫిటెనెస్, ఇతర పత్రాలను రెన్యువల్ చేయించుకోవాలని, పరిమితికి మించి బస్సుల్లో, ఆటోల్లో విద్యార్థులు తీసుకెళ్లవద్దని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లబ్ధిదారులకు భారం కాకుండా స్థానికంగానే కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 17 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకోసం లబిద్దారులు కరీంనగర్ వెళ్లే పరిస్థితి ఉండేదని నేటి ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలో మండల కేంద్రాల్లోనే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీచేయడం జరుగుతుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలపరిషత్ కార్యాలయం లో 91మంది లబ్ధిదారులకు 31 లక్షల 3వేల విలువచేసే కల్యాణలక్ష్మిముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అడ్లూరి పంపిణీచేశారు. పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా స్థానికంగానే చెక్కుల పంపిణికి చర్యలుతీసుకున్నట్లు తెలిపారు.మొదటి విడత పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చివరిదశకు వచ్చాయని,గృహ ప్రవేశాలకు వెళ్లిన సందర్భంలో పేదల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. గౌడన్నల కు అండగా ఉంటా మని,వెల్గటూర్ మండలం జగదేవ్ పేటలో ఇటీవల దగ్గమైన ఈత వనాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు.అగ్ని ప్రమాదం జరిగిన తీరును,నష్టం వివరాలను స్థానిక గౌడ సంఘం నాయకులు మంత్రికి వివరించారు.నష్టపోయిన గౌడన్నలకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందిస్తామని మంత్రిహామీ ఇచ్చారు.జగదేవ్ పేట గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణంతో పాటు పెద్దమ్మ ఆలయంలో బోరుబావి తవ్వించడంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులు పూర్తి చేయా లని స్థానికులు కోరగా పనులు పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు,నాయకులు పాల్గొన్నారు.



# శ్వేప్పరెడ్డికి అరుదైన ఘనత

**-ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 :** జగిత్యాలకు చెందిన లంకన్నగారి శ్వేష్ట రెడ్డి అనే బాలిక అరుదైన ఘనత సాధించింది.ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో శ్వేష్ట రెడ్డి చోటు దక్కించుకుంది. భారతదేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల రాజధానులను కేవలం 1 నిమిషంలో గుర్తుచేసి, అత్యంత వేగంగా చెప్పిన టాడ్లర్గా రికార్డు సృష్టించింది.2023 జూన్ 17న హైదరాబాద్లో జన్మించిన శ్వేష్ట రెడ్డి, జగిత్యాలకు చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ - పద్మలత ల మనుమరాలు.ఈ ఘనతను 2026 జూన్ 8న సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆమె ప్రతిభను గుర్తించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026,జూన్ 8న అధికారికంగా ధృవీకరించగా రెండు రోజుల క్రితం విశ్వేష్ట రెడ్డికి సర్టిఫికెట్ అందించారు. "ఫాస్టెస్ట్ టాడ్లర్ టు రీకాల్ క్యాపిటల్స్ ఆఫ్ ఆల్ ఇండియన్ స్టేట్స్ అండ్ యూనియన్ టెరిటరీస్"విభాగంలో ఆమెకు ఐబిఆర్ అచీవర్ సర్టిఫికెట్, మెడల్ అందజేశారు.చిన్న వయసులోనే అసాధారణ జ్ఞాపకశక్తిని ప్రదర్శించిన శ్వేష్ట ఘనత రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.చిన్నప్పటి నుంచే శ్వేష్టకి మ్యాప్స్,రాష్ట్రాల పేర్లంటే చాలా ఇంట్రెస్ట్.ఆటగా మొదలై,రోజూ ప్రాక్టీస్ చేస్తూ ఇంత పెద్దరికార్డు తీసుకొచ్చింది. తమ కూతురు సాధించినది చూసి గర్వంగా ఉందని పేరెంట్స్ సంతోషాన్ని వెల్లిబుచ్చారు.శ్వేష్ట సాధన తమ కుటుంబానికే కాదు,తెలంగాణకు కూడా గర్వకారణమని టీచర్లు, బంధువులు అందరి ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందని, భవిష్యత్తులో ఇంకా పెద్ద లక్ష్యాలు ఛేదించాలని కోరుకుంటున్నట్లు శ్వేషరెడ్డి అమ్మమ్మ తాత ముసిపట్ల లక్ష్మినారాయణ పద్మలు తెలిపారు.

# పల్లెలకు గుడుంబా బెల్లం అక్రమ తరలింపు

**-పట్టణాల నుంచి పల్లెలకు-పల్లె నుంచి తండలకు రవాణా**

**-అధికారులు పట్టింపు లేకపోవడమే అక్రమ రవాణాకు కారణమా?**



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్,జూన్ 17 :** మండల, గ్రామీణ ప్రాంతలో గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా గుప్పుమంటోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా ను అరికట్టాలని ఉక్కుపాదం మోపి గుడుంబా తయారీ చేయడంతో పాటు అక్రమ రవాణాపై అడ్డుకట్ట వేయడానికి అధికారులు గుడుంబాపై దృష్టి పెట్టినప్పటికి చర్యలు నామమంత్రంగా కనిపిస్తున్నాయి.దీనికి తోడు మండల పరిధిలోని తండాలో మారుమూల గ్రామీణ ప్రాంతాలో గుడుంబా పై ఎక్సైజ్ శాఖ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామీణ ప్రజలు వాపోతున్నారు.

**విచ్చలవిడిగా అక్రమ దందా..**

గుడుంబా తయారీకి అవసరమైన ముడి సరుకులు నిషేధిచడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకునప్పటికి మండల గ్రామీణ ప్రాంతాలో గుడుంబా తయారీకు కొందరు వ్యాపారాలు చీకటి దందాకు తెరాలేపోతున్నారు.మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామాల పరిధిలో గుడుంబా తయారీకి కావలసిన ముడి సరుకుల అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయాలుగా జోరుగా సాగుతుంది.పట్టణాల నుంచి పల్లెల వరకు గుడుంబా బెల్లం తరలించి పల్లెలో ఉండే వ్యాపారుల ద్వారా మారుమూల తండలకు గుడుంబా తయారీదారులు విక్రయలు జరిపి ఈ చీకటి గుడుంబా దందాకు తెరలేపుతున్నారని ఇంతా బహిరంగంగా అక్రమ రవాణా జరుపుతున్న తనిఖీ చేయాల్సిన అధికారులు చూసి చూడ నట్లు అటువైపు కన్నీతి చూడక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**అక్రమ రవాణాకు చెక్ పెడతారా?**

ప్రజలకు చాలా ప్రమాదకరమైన గుడుంబా నియంత్రణపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించకపోవడంతో పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు గుడుంబా ముడి సరుకుల రవాణా,తయారీ జోరుగా సాగుతుందని ఇంతా బహిరంగంగా జరిగిన వాట్సాప్ గ్రూప్ లో ఫొటోస్ చక్కర్లు కొడ్తున్నాయ. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలో గుడుంబా తయారీ అడుగు జాడలే లేకుండా చర్యలు తీసుకోని గుడుంబా అక్రమ రవాణా మరియు తయారీ కి పూర్తిగా చెక్ పెట్టాలని ప్రజలు కోరుగా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# నేడే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ అధినేత్రి కవితక్క పర్యటన




**-సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ జండాను కవితక్క ఆవిష్కరణ చేస్తారు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 17 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ ఆదినేత్రి కవితక్క గురువారం పర్యటిస్తారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా కన్వీనర్ మజీద్ తెలిపారు. జెండా పండుగా కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ జెండాను కవితక్క ఆవిష్కరిస్తారని అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్లో పాల్గొని ప్రసంగిస్తారని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్‌క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్. జిల్లా ఇంచార్జ్ మజీద్‌తో పాటు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ సంపత్,వేములవాడ ఇంచార్జి సతీష్,రాష్ట్ర నాయకులు రంజిత్ కుమార్, మారయ్య,చిలుక ప్రవీణ్, ఆనందంలు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు, ఉద్యమ కారులు, కవులు, రచయితలు, పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా ప్రజలు చేరడానికి ముందుకు వస్తు టిఆర్ ఎస్‌పార్టీలోచేరుతున్నారన్నారు. కవితక్క ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసం పాంచ జన్య పథకాన్ని తీసుకొచ్చి ఉచిత విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడపడానికి కంకణం కట్టు కోవడం జరిగిందన్నారు.రేపు జరగ బోయే జెండా పండుగకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో శైలజ, మల్లేష్ యాదవ్,నవీన్,భాస్కర్, జావీద్, దేవరాజు,రమేష్,అశోక్,రాకేష్, సామల తిరుపతి, కనకయ్యలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్‌తో లాభాల సిరులు

**-నాలుగేళ్ల శ్రమ ఫలించింది**

**-ఆయిల్ పామ్ దిగుబడితో ఆనందంలో రైతన్నలు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 17 :** హుజురాబాద్ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు ఆర్జిస్తున్నారు. మండలంలోని ఇప్పల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గూడూరు మల్లారెడ్డి, గూడూరు రాజిరెడ్డి, దమ్మక్కపేటకు చెందిన కందుల సమ్మిరెడ్డి వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఒక్కొక్కరు 5 ఎకరాల్లో నాలుగేళ్ల క్రితం ఆయిల్ పామ్ సాగు చేశారు.వీరికి ఇటీవలే మొదటి కోతలో 2.4టన్నులు రెండో కోతలో 2.2టన్నుల దిగుబడి వచ్చింది.ఒక్కో టన్నుకు రూ.23,651/- వారి ఖాతాల్లో జమయ్యాయి. ఆయిల్ ఫెడ్ కంపెనీకి చెందిన ప్రతినిధులు దిగుబడిని తూకం వేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో నాలుగు రోజుల్లోనే నగదు జమ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక మండల వ్యవసాయాధికారి భూమిరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి నిఖిల్ కుమార్ మాట్లాడుతూ..ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు.సాంప్రదాయ పంటలతో పోలిస్తే దీర్ఘకాలిక ఆదాయం, స్థిరమైన మార్కెట్ డిమాండ్ ఉంటుందని , వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు ఆయిల్ పామ్ సాగు చేశారని తెలిపారు. శాస్త్రీయ సాగు పద్ధతులు డ్రిప్ ఇరిగేషన్ సమతుల్య ఎరువుల వినియోగం తోటల నిర్వహణ పై శ్రద్ధ చూపడంతో మంచి దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. మొక్కల సంరక్షణను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వ్యవసాయ నిపుణుల సలహాలు పాటిస్తున్నారని,ద్వారా తోటలు ఆరోగ్యంగా పెరిగి భవిష్యత్తులో అధిక దిగుబడులకు బాటలు వేస్తాయని తెలిపారు.ప్రభుత్వం ఆయిల్‌పామ్‌కు ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు.ఆయిల్ పామ్ రైతులు మాట్లాడుతూ..దీని సాగుకు ఎంతో ఓపిక అవసరమని సరైన నిర్వహణతో స్థిరమైన ఆదాయం అందించే పంటగా ఉంటుందని తెలిపారు.మొదట ఆయిల్ పామ్ పంట గురించి తమకు అర్థం కాలేదని ఇప్పుడిప్పుడే అర్థం అవుతుందని, రైతులు హుజురాబాద్ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు.